మున్నూరు కాపులకు నిధులెప్పుడిస్తరు?

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య

వేములవాడ, అక్టోబర్ 1: 'మున్నూరు కాపులకు నిధులెప్పుడిస్తరు? కార్పొరేషన్‌కు కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేస్తరు?' అని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాపు కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టినందుకే రాష్ట్రంలోని 50 లక్షల మంది కాపులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారని గుర్తుచేశారు. వంద రోజుల్లోనే కాపు కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయమైనప్పటికీ.. కమిటీని ఎప్పుడు నిర్ణయిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్‌కు రూ.3 వేల కోట్లు ఇవ్వాలని నిరసన తెలిపినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కోకాపేటలో రూ. 500 కోట్ల విలువైన భూమి ఇవ్వగా, ప్రభుత్వం ఇచ్చే రూ.50 కోట్లు సరిపోవని అన్నారు.

కేయూలో విజిలెన్స్ దాడులు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 1: కాకతీయ యూనివర్సిటీలో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఎస్పీ బాలుకోటి, సీఐ రాకేశ్, ఇతర విజిలెన్స్ అధికారుల బృందం కేయూ పాలన భవనంలో విచారణ చేపట్టారు. మాజీ వీసీ తాటికొండ రమేశ్ అక్రమాలపై అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ బాధ్యులు ప్రభుత్వానికి, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం స్పందించి విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. మాజీ వీసీ రమేశ్ అక్రమాలపై అడిగిన సమాచారం పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడంతో విజిలెన్స్ అధికారులు స్వయంగా యూనివర్సిటీకే వచ్చారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పెరటి మల్లారెడ్డి అందుబాటులో లేకపోవడంతో ప్రస్తుత ఇన్‌చార్జి రిజిస్ట్రార్, కంట్రోలర్ నరసింహాచారి, వర్సిటీ ఆడిట్, స్టేట్ లోకల్ ఆడిట్ వారి ఫైళ్లను పరిశీలించారు.

హోంగార్డులంటే అంత చులకనా?

- సర్కారు కూల్చివేతల్లో గాయపడితే పట్టించుకోరా?
- హోంగార్డు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- ఏఐజీ దవాఖానలో గోపాల్‌కు హరీశ్‌రావు పరామర్శ

గచ్చిబౌలి ఏఐజీలో చికిత్స పొందుతున్న హోంగార్డు గోపాల్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, చింతా ప్రభాకర్. చిత్రంలో ఎర్రోళ్ల శ్రీనివాస్, పెద్ది సుదర్శన్‌రెడ్డి తదితరులు

సంగారెడ్డి, అక్టోబర్ 1(నమస్తే తెలంగాణ): హోంగార్డులంటే ప్రభుత్వానికి, పోలీసు ఉన్నతాధికారులకు చులకనగా ఉందా? అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖానలో చికిత్స పొందుతున్న సంగారెడ్డికి చెందిన హోంగార్డు గోపాల్‌ను మంగళవారం మాజీ మంత్రి హరీశ్‌రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కంది మండలం ఇంద్రకరణ్ పోలీస్టేషన్ హోంగార్డు గోపాల్.. ఇటీవల మల్కాపూర్ పెద్ద చెరువులో అక్రమ నిర్మాణాన్ని కూల్చేస్తుండగా శిథిలాలు తగిలి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారని తెలిపారు. గోపాల్‌ను ఒక్క ఉన్నతాధికారి కూడా పరామర్శించలేదని తెలిపారు. గోపాల్ కోలుకునే వరకు వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించాలని, 4 నెలల వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఇంకా మాజీ ఎమ్మెల్యేలు పెద్దరెడ్డి సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఉన్నారు.

కారు బోల్తా.. ఐదుగురి దుర్మరణం

- మృతులంతా ఒకే కుటుంబం వారు
- ఆదిలాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం

ఆదిలాబాద్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం చెందారు. ఆదిలాబాద్ టీచర్స్ కాలనీకి చెందిన మొహిజొద్దీన్ తన మ్యాక్స్ వాహనంలో కుటుంబ సభ్యులతో కలిసి నిర్మల్ జిల్లా భైంసాకు వెళ్లివస్తున్నాడు. గుడిహత్నూర్ మండలం మేకలగండి వద్ద వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మొహిజొద్దీన్ (65), ఆయన అల్లుడు ఖాజా మొయినొద్దీన్ (40), మనుమలు ఉస్మాన్‌నొద్దీన్ (11), ఫరొద్దీన్ (12), మహమ్మద్ అలీ (8) మృతి చెందగా.. కారులో ప్రయాణిస్తున్న ఆయేషా, ఏక్రాలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.

ఖమ్మం జిల్లాలో ముగ్గురు

కారేపల్లి, అక్టోబర్ 1: ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండా వద్ద మంగళవారం రెండు బైక్‌లు ఢీకొని ముగ్గురు మృతి చెందారు. గుట్టకిందగుంపునకు చెందిన ఉండం సూర్యనారాయణ (45), సుగుణ (42) దంపతులు బైక్‌పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందుకు వెళ్లి వస్తున్నారు. ఓపెన్‌కాస్ట్ సమీపంలోని సోలార్ పవర్‌ప్లాంట్‌లో ఎలక్ట్రికల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న నక్క వెంకటేశ్(35), ఆలియాతండాకు చెందిన ధరావత్ రాజు కారేపల్లి నుంచి పవర్‌ప్లాంట్ వైపు బైక్‌పై వెళ్తుండగా రెండు బైక్‌లు ఢీకొన్నాయి. సూర్యనారాయణ, సుగుణ, వెంకటేశ్ అ క్కడికక్కడే మృతిచెందారు. రాజుకు తీవ్రగాయాలు కావడంతో ఇల్లెందు దవాఖానకు తరలించారు.

- తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం బిర్శించర్ల గ్రామంలో మంగళవారం మహిళలు ఖాళీ బిందెలతో రాస్తారోకో చేశారు. పదోవార్డు వాసులు మాట్లాడుతూ మోటర్ కాలిపోవడంతో నీళ్లు రాక అవస్థలు పడుతున్నామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రమాదేవి హామీతో ఆందోళన విరమించారు. – నేరేడుచర్ల

- గుండూరు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ధర్నా

పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం గుండూరు జెడ్పీహెచ్ఎస్ ఎదుట మంగళవారం విద్యార్థులు, తల్లిదండ్రులు ధర్నా చేపట్టారు. పాఠశాలలో మూత్రశాలలు నిర్మించినా.. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వాటిని వినియోగించుకోలేకపోతున్నామని తెలిపారు. మూత్రవిసర్జన కోసం బహిరంగ ప్రదేశాలకు వెళ్లలేక అవస్థలు పడుతున్నట్టు చెప్పారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టకుండా స్థానిక ప్రజాప్రతినిధులు – కల్వకుర్తి రూరల్

- మూడ్రోజుల తర్వాత మళ్లీ మార్కింగ్

ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ చెరువు పరిసరాల్లో మూడ్రోజుల తర్వాత మంగళవారం అధికారులు మళ్లీ సర్వే చేయడానికి రావడంతో స్థానికులు వారిని అడ్డుకున్నారు. దీంతో అధికారులు చేసేదేమీ లేక వెనుదిరిగారు. – ఆదిలాబాద్, నమస్తే తెలంగాణ

లడ్డూ వివాదంపై సిట్ దర్యాప్తు నిలిపివేత

హైదరాబాద్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): తిరుమల లడ్డూ కల్తీ వివాదంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం మంగళవారం సంచలన నిర్ణయం తీసుకున్నది. సిట్ దర్యాప్తును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు డీజీపీ ద్వారకా తిరుమలరావు ప్రకటించారు. ప్రభుత్వ తరపు లాయర్ల సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు.

సాగర్ కాల్వలో ముగ్గురు గల్లంతు

- ఒకరి మృతదేహం లభ్యం
- మరో ఇద్దరి కోసం గాలింపు

రఘునాథపాలెం, అక్టోబర్ 1 : సాగర్ కాల్వలో పడి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. వీరిలో ఒకరి మృతదేహం లభించగా మిగతా ఇద్దరి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన ఖమ్మం అర్బన్ పరిధి దానవాయిగూడెం వద్ద మంగళవారం చోటుచేసుకున్నది. భద్రాద్రి జిల్లా మణుగూరు ప్రాంతానికి చెందిన రోండ వెంకటేశ్వర్లు, చల్లా రమేశ్, ప్రసాద్, బండారు భరత్ సోమవారం ఖమ్మం వచ్చారు. మధ్యాహ్నం దానవాయిగూడెంలో మద్యం సేవించారు. తిరిగి వెళ్లే క్రమంలో దానవాయిగూడెం సాగర్ కెనాల్ వద్ద రాత్రి 10 గంటలకు ఆగారు. కెనాల్ పైకి వెళ్లాలని నిర్ణయించుకొన్నారు. రోండ వెంకటేశ్వర్లు ఆటోలోనే నిద్రించగా మిగిలిన ముగ్గురు సాగర్ కెనాల్ కట్టపైకి వెళ్లారు. అక్కడ స్నానం చేసే క్రమంలో ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. మంగళవారం ఉదయం ఆటోలో నిద్రించిన వెంకటేశ్వర్లు లేచి చూసేసరికి మిత్రులు రాకపోవడంతో కెనాల్ వైపు వెళ్లాడు. అక్కడ తన మిత్రుల దుస్తులు కాల్వ గట్టుపై కనిపించాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కాల్వలో గాలింపు చర్యలు చేపట్టగా బండారు భరత్(30) మృతదేహాన్ని గుర్తించారు. మరో ఇద్దరు ఆచూకీ కోసం రాత్రి వరకు గాలించినప్పటికీ ఫలితం లేకపోయింది.

పేదల జోలికొస్తే ఊరుకోం:కూనంనేని

సుబేదారి, అక్టోబర్ 1: హైడ్రా పేరుతో హైదరాబాద్‌లో పేదల ఇండ్లను కూల్చితే ఊరుకునేది లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందన్నారు.

బాలికపై వృద్ధుడి లైంగిక దాడి

- కొంతకాలంగా అఘాయిత్యం
- 4 నెలల గర్భిణిగా తేల్చిన వైద్యులు

గీసుగొండ, అక్టోబర్ 1: వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(12)పై అదే గ్రామానికి చెందిన వృద్ధుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ ప్రభుత్వ పాఠశాలలో బాలిక 8వ తరగతి చదువుతున్నది. ఆమెకు తండ్రి లేడు. అదే గ్రామానికి చెందిన చాపర్తి సాంబయ్య (65) బాలికకు మాయమాటలు చెప్పి కొంతకాలంగా లైంగిక దాడికి పాల్పడుతున్నాడు. బాలిక ఆరోగ్య పరిస్థితిని గమనించిన తల్లి నిలదీయగా విషయం చెప్పింది. మంగళవారం గీసుగొండ పోలీస్‌స్టేషన్‌లో తల్లి ఫిర్యాదు చేయడంతో పోలీసులు బాలికకు వైద్య పరీక్షలు చేయించారు. బాలిక 4 నెలల గర్భిణిగా నిర్ధారించారు. సాంబయ్యపై పోక్సో కేసు నమోదైంది.

ఒక్కొక్కరికి మూడు ఉద్యోగాలు

సత్తాచాటిన నాగర్‌కర్నూల్ జిల్లావాసులు

చారకొండ/అమ్రాబాద్, అక్టోబర్ 1 : నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ఓ ఇద్దరు యువకులు ఏకంగా మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. చారకొండ మండల కేంద్రానికి చెందిన పేద కుటుంబం దొడ్ల కళమ్మ, శేఖర్‌రెడ్డి దంపతుల పెద్ద కుమారుడు నరేశ్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన పోటీ పరీక్షల్లో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. హైదరాబాద్‌లో పార్ట్‌టైం ఉద్యోగం చేస్తూ ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా పట్టుదలతో చదివి పోటీ పరీక్షలు రాయగా.. ఇటీవల హెచ్‌డబ్ల్యూవో ఉద్యోగానికి ఎంపికయ్యాడు. కాగా సోమవారం విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ఎస్జీటీగా, సాంఘిక శాస్త్రంలో స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు.

చంద్రశేఖర్

నరేశ్‌రెడ్డి

మాచారానికి చెందిన చంద్రశేఖర్..

అమ్రాబాద్ మండలం మాచారానికి చెందిన చంద్రశేఖర్ డీఎస్సీ ఫలితాల్లో మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. జిల్లా స్థాయిలో స్కూల్ అసిస్టెంట్‌కు సాంఘిక శాస్త్రంలో 8వ ర్యాంక్, ఎస్జీటీలో 15వ ర్యాంక్, భాషా పండిత్ తెలుగులో 3వ ర్యాంక్ సాధించాడు.

మద్యం తాగించి యువతిపై గ్యాంగ్‌రేప్

భూపాలపల్లిలో ఆలస్యంగా వెలుగులోకి

గిర్మాజీపేట, అక్టోబర్ 1: మద్యం తాగించి యువతిపై ఇద్దరు యువకులు సామూహికంగా లైంగిక దాడికి పాల్పడ్డారు. గత నెల 15న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భూపాలపల్లి ప్రాంతానికి చెందిన యువతికి ఓ యువకుడు పరిచయం అయ్యాడు. ఇద్దరి మధ్య చాటింగ్, ఫోన్‌లో మాట్లాడుకోవడంతో పరిచయం మరింత బలపడింది. యువకుడు తన ఇద్దరు మిత్రులతో కలిసి గత నెల 15న యువతిని నమ్మించి కారులో వరంగల్ నగరానికి తీసుకొచ్చాడు. హోటల్‌లో రూమ్ అద్దెకు తీసుకొని యువతికి బీర్లు తాగించి ఇద్దరూ లైంగికదాడికి పాల్పడ్డారు. యువతి ఫిర్యాదు మేరకు మంగళవారం ఇంతెజార్‌గంజ్ పీఎస్‌లో కేసు నమోదైంది.

రక్తదానం శిబిరం

జ్యోతినగర్, అక్టోబర్ 1: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని ధన్వంతరి దవాఖానలో మంగళవారం రక్తదానం శిబిరం నిర్వహించారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేధార్ రంజన్ పాండు శిబిరాన్ని ప్రారంభించారు. స్వచ్ఛందంగా ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు రక్తదానం చేశారు. ఇక్కడ ఎన్టీపీసీ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్సీ జీఎం ఆదేశ్ కుమార్ పాండే, ఉన్నతాధికారులు, కార్మిక సంఘ నాయకులు ఎన్ సాగర్‌రాజు, సీహెచ్ సత్యనారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాములు, తదితరులు ఉన్నారు.

పరామర్శ

ధర్మారం,అక్టోబర్1: నంది మేడారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నేరెళ్ల చిన్న లచ్చయ్యను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం పరామర్శించారు. చిన్న లచ్చయ్య తల్లి వెంకవ్వ చనిపోగా, ఈశ్వర్ ఆమె ఫొటోకు మృతురాలి ఫొటోపై పూలు చల్లి నివాళులర్పించారు. ఆయన వెంట జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ సలామొద్దీన్, ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు కాంపెల్లి చంద్రశేఖర్, ఐత వెంకట స్వామి, మానుపాటి సాగర్, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, గుర్రం తిరుపతి ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ధర్మారం,అక్టోబర్1: ధర్మారంలోని సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్ విద్యార్థిని పి.దీపిక ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఇటీవల ఉమ్మడి కరీంనగర్‌లో జరిగిన హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంఓ ఎండీ జైన రమాదేవి, కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్ దీపికను అభినందించారు. కార్యక్రమంలో పీఈటీలు సాయికుమార్, అశ్విని పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ధర్నాకు తరలిన నాయకులు

ధర్నాలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జూలపల్లి, అక్టోబర్ 1 : రైతులకు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ తలపెట్టిన ధర్నాకు మండలంలోని పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు నాయకులు తెలిపారు.

పరామర్శ

ధర్మారం,అక్టోబర్1: నంది మేడారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నేరెళ్ల చిన్న లచ్చయ్యను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం పరామర్శించారు. చిన్న లచ్చయ్య తల్లి వెంకవ్వ చనిపోగా, ఈశ్వర్ ఆమె ఫొటోకు మృతురాలి ఫొటోపై పూలు చల్లి నివాళులర్పించారు. ఆయన వెంట జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ సలామొద్దీన్, ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు కాంపెల్లి చంద్రశేఖర్, ఐత వెంకట స్వామి, మానుపాటి సాగర్, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, గుర్రం తిరుపతి ఉన్నారు.

ఎంబీఏ ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థుల హవా

విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 1 : ఎంబీఏ ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన ద్వితీయ సంవత్సరం (ఎంబీఏ) విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి మంగళవారం తెలిపారు.. ఇందులో భవాని (85శాతం), సమీరా (75), శరణ్య (75), రమ్య (75), శిరీష (75శాతం) ఉత్తీర్ణత పొందినట్లు వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేశ్ పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. ఇక్కడ సురేశ్, డాక్టర్ ఆరీఫ్, కౌసల్య, రాంమోహన్‌రెడ్డి, రమేశ్, శ్రీలత, శ్రావణి ఉన్నారు.

అవగాహన సదస్సు

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 1: నిట్టూరు జడ్పీ విద్యార్థులకు షీటీమ్ ఇన్‌చార్జి ఏఎస్ఐ మల్లన్న మహిళా చట్టాలు, ఇతర రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.

ఆర్ఎఫ్‌సీఎల్‌లో 6,17,600.43 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 1 : రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో గడిచిన ఆరు నెలలకు ప్లాంటులో 6,17,600.43 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి జరిగినట్లు ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎం ఉదయ్ రాజహంస పేర్కొన్నారు. దేశంలో ఎరువుల కొరత తీర్చేందుకు కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో ప్రారంభించిన ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తి చేసిన ఆరు నెలల యూరియాలో తెలంగాణకు 2,16,036 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 56,481.30 మెట్రిక్ టన్నులు, కర్ణాటకు 1,33,897.77 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 66,436.92 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్‌కు 43,869.06 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 46,529 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్‌కు 54,349.02 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామన్నారు. ప్లాంటు పూర్తిస్థాయి సామర్థ్యంతో యూరియా ఉత్పత్తి జరిగిందని, అందుకు కృషి చేసిన కార్మికులకు, ఉద్యోగులకు, అధికారులకు ఆర్ఎఫ్‌సీఎల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు.

రేపటి నుంచి మహాలక్ష్మి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

మంథని, అక్టోబర్1: స్థానిక శ్రీమహాలక్ష్మి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఈనెల 3 నుంచి 10వరకు నిర్వహించనున్నట్ల ఎండోమెంట్ ఈవో రాజ్ కుమార్, ఆలయ అర్చకుడు మారుపాక ప్రశాంత్ శర్మ మంగళవారం తెలిపారు. గురువారం ఉత్సవాలు ప్రారంభమవుతాని పేర్కొ న్నారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు కొనసాగుతాయని, భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం

జూలపల్లి, అక్టోబర్ 1 : ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభదాయకమని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దోమ ఆది రెడ్డి తెలిపారు. 'రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా తేలుకుంటలోని రైతు వేదికలో మంగళవారం పంటల యాజమాన్య పద్ధతులు, మెలకువలు, ఎరువుల వినియోగం, సాగు విధానంపై అవగాహన కల్పించారు. జూలపల్లిలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఇక్కడ ఏవో ప్రత్యూష, ఏఈవోలు రాఖేశ్, కిరణ్మయి, శ్రీవాణి, ఫీల్డ్ ఆఫీసర్ హరీశ్, రైతులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్

పెద్దపల్లి, అక్టోబర్1: జిల్లాలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి కుటుంబం వివరాలు సంపూర్ణంగా సేకరించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మంత్రి వీసీ అనంతరం మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సమీక్షించారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పెద్దపల్లి మున్సిపాలిటీలో ఒక వార్డు, సుల్తానాబాద్ మండలంలో ఒక గ్రామం, రామగుండం నియోజక వర్గంలో పరిధిలో రామగుండం కార్పొరేషన్‌లో ఒక డివిజన్, పాలకుర్తి మండలంలో ఒక గ్రామం, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మంథని మున్సిపాలిటీలో ఒక వార్డు, ముత్తారం మండలంలో ఒక గ్రామం ఎంపిక చేసుకుని ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు.

కొలనూర్‌లో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

ఓదెల, అక్టోబర్ 1: అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా కొలనూర్ పీహెచ్‌సీలో వృద్ధులతో సమావేశం నిర్వహించారు. వృద్ధాప్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఆహారపు అలవాట్లను అడిషనల్ పబ్లిక్ హెల్త్ అధికారి డాక్టర్ అన్నప్రసన్న వివరించారు. సమావేశంలో డాక్టర్ సంజనేష్, డీపీఎంవో దేవిసింగ్, హెచ్ఈవో సుధాకర్, వైద్య సిబ్బంది శోభారాణి, గోవర్ధన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవులకు ఇంటిబాట పట్టిన విద్యార్థులు

ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 2 : విద్యాశాఖ దసరా సెలవులు ప్రకటించడంతో వసతి గృహాల విద్యార్థులు ఇంటిబాట పట్టారు. గర్రెపల్లి గురుకులం, భూపతిపూర్‌లోని మహాత్మా జ్యోతి బాపూలే వసతి గృహాల్లోని విద్యార్థులను మంగళవారం వారి తల్లిదండ్రులు వచ్చి ఇంటికి తీసుకువెళ్లారు. విద్యార్థులంతా పండుగ కోసం ఇంటికి వెళ్లడంతో వసతిగృహాలు బోసిపోయాయి. ఈనెల 2 నుంచి 14 వరకు ప్రభుత్వం అన్ని విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించింది.

ట్రినిటీ విద్యార్థుల ఫ్లాష్‌మాబ్



డ్యాన్స్ చేస్తున్న ట్రినిటీ విద్యార్థులు నిరసన

పెద్దపల్లి, అక్టోబర్1 : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని స్థానిక జెండా రాస్తా వద్ద ట్రినిటీ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం నృత్య ప్రదర్శన (ఫ్లాష్ మాబ్) ద్వారా చెత్తపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి మాట్లాడారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థుల ఫ్లాష్‌మాబ్ ఆకట్టుకుంది. శాతవాహన యూనివర్సిటీ ఎస్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మనోహర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, మేనేజర్ శివప్రసాద్, టీపీఎస్ వినయ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నీతారెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు వేదికలో ఏఈవోల నిరసన

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 1: రాఘవాపూర్, చీకురాయి, బ్రాహ్మణపల్లి, పాలితం, కొత్తపల్లి, రాంపల్లి గ్రామాల్లో క్లస్టర్ల వారీగా రైతు వేదికలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ క్రాప్ సర్వే విధానంపై రైతునేస్తం కార్యక్రమం రాఘవాపూర్ రైతు వేదికలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, ఏఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు డి వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన వ్యక